ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

# నేటి యువతకు గాంధీజీ మార్గదర్శకాలు

**A. Sambasiva Rao**

Assistant Professor of Hindi (Selection Grade), Government Degree College, Godavarikhani

Cell: 99089 22678

E-mail: asrhindi@gmail.com

Received: 02/10/2024 Article Accepted: 24/10/2024

Published Online: 27/10/2024 DOI:10.53414/Sahithyatharangini.2024.13.192

**వ్యాస సంగ్రహం:**

సర్వోన్నతమైన రాజ్యాంగ పద్ధతుల్లో జనబాహుళ్యాన్ని అనగా విద్యార్థులను, స్త్రీలను, కార్మికులను, రైతులను, మేధావులను సమన్వయపరచి, వారిలో చట్టబద్ధమైన ప్రజాస్వామ్య పద్ధతులను, నైతిక విలువలను పెంపొందిస్తూ, మూడు దశాబ్దాల పాటు ప్రత్యక్షంగా రాజకీయ దృక్పథాన్ని శాసిస్తూ వాటి విలువలను కాపాడిన **'రాజకీయ దురంధరుడు', 'జాతీయ నాయకుడు'** మన భారత **'జాతిపిత'** మహాత్మా గాంధీ.అంతర్జాతీయ స్థాయిలో **'సత్యాగ్రహం – అహింసా వైఖరిని (అహింసా సిద్ధాంతాన్ని)'** వికసింపజేసిన **"శాంతికపోతం"** ఈ విశ్వమానవుడు.గాంధీజీ గురించి వ్రాయని కవి లేడు, మాట్లాడని వక్త లేడు, చర్చించని సభ లేదు, ఆయన్ని అనుసరించని నాయకుడు నాడు–నేడు లేడంటే అతిశయోక్తి కాదు.

**కీలక పదాలు:** సత్యాగ్రహం, అహింస, స్వాతంత్ర్య ఉద్యమం, సర్వోదయం, సత్ప్రవర్తన, స్వచ్ఛ భారత్.

**కీలక అంశాలు:** భారత స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గాంధీజీ నిర్వహించిన స్ఫూర్తివంతమైన క్రియాశీల పాత్ర – గాంధీజీ ఆశయాలు, ఆలోచనలు, సిద్ధాంతాలు, ఆదర్శాలు యువత వరకు చేరవేయడం ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశం.

**యువతరానికి ఆదర్శం గాంధీజీ:**

భారత స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ నిర్వహించిన పాత్ర అజరామరమైనది, సాటిలేనిది. ఎందుకనగా గాంధీజీ ప్రవేశంతో భారత స్వాతంత్ర్యోద్యమం నిర్దిష్ట లక్ష్యాన్ని, మార్గాన్ని సంతరించుకొని ప్రజా ఉద్యమమై ఎగిసిపడి విజయతీరాన్ని చేరుకుంది. నేటి యువత కూడా గాంధీజీలోని ఉద్యమ స్ఫూర్తిని, నిర్దేశిత కాలంలో నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవడంలో ఉన్న అంకితభావాన్ని పెంపొందించుకోవాలి.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**గాంధేయ మార్గం – యువతకు సందేశం:**

నిరాశ, నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్న యువతకి, భవిష్యత్తు ఆగమ్యగోచరంగా ఊహించుకునే యువతకి, నిర్లక్ష్య వైఖరితో ఉన్న యువతకి, అతి వ్యయాలు, ఆడంబరాలు, డాంబికాలు, ఫాల్స్ ప్రెస్టీజ్, అవినీతి, కామం, క్రోధం, మత్తు మొదలగు వ్యసనాలకు బానిసలైన యువతకి గాంధీజీ మార్గదర్శకాలు నిలువెత్తు బంగారం లాంటివి. హిందువులకు శ్రీమద్భగవద్గీత, ముస్లింలకు పవిత్ర ఖురాన్, క్రైస్తవులకు పరిశుద్ధ బైబిల్, బౌద్ధులకు త్రిపిటకాలు మరియు అష్టాంగ మార్గం వలె సర్వధర్మాల వారికి ఇవి పవిత్ర ప్రవచనాలు.

**గాంధీజీ మనస్తత్వం:**

గాంధీజీ సంస్కారవంతుడు, సహృదయుడు, ఆధునిక భావాలకు ప్రతిరూపం, స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి, నిత్య విద్యార్థి. సత్యాన్వేషణ కొనసాగించడం, సత్యాగ్రహ ఉద్యమంలో అహింసా మార్గాన్ని అవలంబించడం, రాజభక్తిని, స్వామి భక్తిని, దేశాభిమానాన్ని కలిగి ఉండటం, సహాయ నిరాకరణ మరియు శాసనోల్లంఘన చేయడం, అస్పృశ్యతా నివారణ–హరిజనోద్ధరణ, స్త్రీ విద్య మరియు స్త్రీ స్వాతంత్ర్యం, విధవా పునర్వివాహం చేయించడం, కన్యాశుల్కాన్ని–వరకట్నాన్ని వ్యతిరేకించడం, సహృదయతను కలిగి ఉండటం, కల్లు త్రాగడాన్ని మాన్పించడం, కులాంతర వివాహాలను ప్రోత్సహించడం, ప్రేమ, ప్రీతి, గీతా పఠనం మరియు ఆధ్యాత్మిక చింతనలో క్రమం తప్పకుండా పాల్గొనడం, శుచి–శుభ్రతను పాటించడం, శాఖాహారం, మితాహారం భుజించడం, నిరాహారం (ఉపవాసం)ను **'లంఘనం దివ్యౌషధం'**గా భావించడం మొదలగు ఉత్తమ గుణాలతో, లక్షణాలతో ముందుకు సాగుతూ ప్రతి సోమవారం మౌనదీక్షలో ఉండేవారు గాంధీజీ.

పథ్యం, నీరు, మట్టితో ప్రకృతి వైద్యం (*Nature Cure*) చేసుకునేవారు. **'ఆరోగ్యమే మహాభాగ్యం'** అని భావించారు. **"A sound mind in a sound body"** అని గాంధీజీ విశ్వసించారు. కాబట్టి ప్రకృతి పట్ల తనకున్న ప్రేమతో **"Back to Nature"** సిద్ధాంతాన్ని అనుసరిస్తూ వాహ్యాళి, వ్యాయామం చేస్తూ వజ్రకాయులై ఉండేవారు. తప్పు చేసిన వారిని దయార్ద్రహృదయంతో క్షమించేవారు. జీవహింస మహాపాపమని, సమస్త జీవుల పట్ల భూతదయ కలిగి ఉండాలని ఉపదేశించారు. సత్సంగత్యంతో మిత్రలాభాన్ని అభిలషించారు. తన పనులు తానే స్వయంగా చేసుకుంటూ **"Self Help is the Best Help"** అనే సూత్రాన్ని పాటిస్తూ స్వయం సేవ గురించి చెప్పారు. మితవ్యయంతో నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతూ **"Simplicity is the Mother**

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**of Beauty"** అని చాటి చెప్పారు. నేటి **'స్వచ్ఛ భారత్'** కార్యక్రమానికి నాటి గాంధీజి ఆచరణాత్మక సిద్ధాంతాలే మూలాధారమని నేటి పాలకులు నమ్మబట్టే ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

దేశ సమగ్రతకు, సమైక్యతకు, మతసామరస్యానికి హిందూ–ముస్లింల ఐక్యత ఎంతో దోహదం చేస్తుందని గాంధీజి నిరూపించారు. తరాలు, అంతరాలు (*Generation Gap*) అనే భావం లేకపోవడం వల్ల గాంధీజి జనబాహుళ్యాన్ని సమన్వయపరచగలిగారు.

కుటుంబ సంబంధాలను కాపాడుకుంటూ, మానవీయ కోణంతో సేవాభావాన్ని పెంపొందించుకొని నిస్వార్థపూరితమైన ప్రజాసేవకై అహర్నిశం శ్రమించారు.

**గాంధీజి వ్యక్తిత్వం:**

గాంధీజి వ్యక్తిత్వంపై ఆధునిక యుగానికి చెందిన **టాల్‌స్టాయ్** రచించిన **"War and Peace"**, **"The Kingdom of God is Within You"** గ్రంథాలు ఎంతో ప్రభావాన్ని చూపించాయి. ఈ గ్రంథాల్లోని స్వతంత్ర ఆలోచనా విధానం, ప్రౌఢ దృక్పథం, శుద్ధ సత్యంతో పాటు నిర్ణయాధికారంలో కుశాగ్రబుద్ధి, యోగ్యత రెండూ దోహదపడతాయని గ్రహించారు.

**జాన్ రస్కిన్** రచించిన **"Unto This Last" (సర్వోదయం)** నుండి **'సత్యాగ్రహం'** అనే భావాన్ని గ్రహించారు. **హెన్రీ డేవిడ్ థోరో (Henry David Thoreau)** రచించిన **"An Essay on Civil Disobedience"** ద్వారా అమితంగా ప్రభావితమైన గాంధీజి **"సహాయ నిరాకరణోద్యమం"** మరియు **"శాసనోల్లంఘనోద్యమం"** చేపట్టారు. **ఎడ్విన్ ఆర్నాల్డ్ (Edwin Arnold)** రచించిన **"The Light of Asia"** ద్వారా జీవహింస, అనగా మాంసభక్షణ చేయరాదని, సమస్త జీవుల పట్ల భూతదయ కలిగి ఉండాలని నిర్ణయించుకున్నారు.

గాంధీజికి హిందూ ధర్మగ్రంథాలన్నింటిలో **భగవద్గీత** అంటే ఎంతో ప్రేమ, శ్రద్ధ. గోడల మీద వ్రాసి అంటించిన గీతా శ్లోకాల ద్వారా 13 అధ్యాయాలను కంఠస్థం చేశారు. ఆచరణకు సంబంధించిన కష్టాలు, కొరుకుడుపడని సమస్యలు వచ్చినప్పుడు గీత ద్వారా వాటిని పరిష్కరించుకునేవారు. ఈ విధంగా గాంధీజికి **శ్రీమద్భగవద్గీత** ధార్మిక నిఘంటువుగా అయింది. ఇందులో **"అపరిగ్రహం"**, **"సమభావం"** గాంధీజిని ఆకట్టుకున్న పదాలు. భగవద్గీతను మించిన మనోవిజ్ఞాన శాస్త్రం మరొకటి లేదని గాంధీజి అనాడే చెప్పారు. నేడు కార్పొరేట్ కార్యాలయాల్లో భగవద్గీతను బోధించడం అనేది గాంధీజి యొక్క దూరదృష్టికి నిదర్శనం.

క్రైస్తవ ధర్మంలోని సేవాభావాన్ని, ఇస్లాంలోని సోదరభావాన్ని, హిందూ ధర్మంలోని సత్యాన్వేషణ మరియు ఉదారతను, బౌద్ధ–జైన ధర్మాల్లోని అహింసా మార్గాన్ని, భూతదయను ఆకళింపు చేసుకున్న గాంధీజిలాగే,

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**"గాంధీయిజం"**లోని **"సత్యాగ్రహాన్ని"** యువత తమ సత్ప్రవర్తనకు సోపానాలుగా స్వీకరించి పైకి ఎదగాలి. తద్వారా పరమత సహనాన్ని కలిగి ఉండాలని గాంధీజీ తత్వబోధన సారాంశంగా గ్రహించాలి.

గాంధీజీ మొదట ఉపన్యాసం: "సత్ప్రవర్తన (సత్యం) మరియు వాణిజ్యం" గురించే సాగింది. ఈ విషయాన్ని కూలంకుషంగా చర్చించిన గాంధీజీ - వాణిజ్య వేత్తలు రెండింతలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని చెప్పారు. అంతేకాదు స్వదేశంలో కంటే విదేశాల్లో సత్యనిష్ఠ ఎక్కువగా ఉండాలని, అందుకు విశేష కారణం వుందని, విదేశాల్లో కొద్దిమంది భారతీయుల అసత్య ప్రవర్తనను చూసి భారతదేశంలో గల కోటాను కోట్ల భారతీయులంతా ఇదేరకమని ఇక్కడి (విదేశాలలో) జనం భావిస్తారని చెప్తూ (Customer is God) *వినియోగదారుడే దేవుడు* అనే ఉపాసన మనకి అందించాడు. ఈవిధంగా దాపరికం లేని గాంధీజీ మాటలు విని ఎంతో మంది సంతోషించేవారు.

గాంధీజీ దక్షిణాఫ్రికా దేశంలోని **నేటాల్** రాష్ట్రంలోని సుప్రీంకోర్టులో పని చేసేటప్పుడు **"సత్యం అనేది వజ్రం వలె కఠోరమైనది మరియు కుసుమం (పువ్వు) వలె కోమలమైనది"** అని భావించారు. ఆ సమయంలోనే ఆయన ప్రజాసేవలోకి రావాలని నిర్ణయించుకున్నారు.

సత్యాగ్రహి చెడుకు వ్యతిరేకి, అంతేకాని చెడు చేసిన వానికి వ్యతిరేకి కాదని కూడా ప్రకటించారు. దీనికి ఉదాహరణగా బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని, వారి జాతివివక్షను, వారి జులుంను వ్యతిరేకించారు; కానీ బ్రిటిష్ వారిని వ్యతిరేకించలేదు. ఈ విధంగా సత్యాగ్రహాన్ని తన జీవన విధానంగా ఆచరించిన నిత్య సత్యాన్వేషి గాంధీజీ. నేటి యువత దీనిని సానుకూల దృక్పథంతో (Positive) స్వీకరించాలి.

గాంధీజీతో ప్రభావితమై ఖిలాఫత్ సత్యాగ్రహంలో భాగంగా అఖండ భారతదేశ వాయువ్య సరిహద్దు ప్రాంతంలో వీర పఠాన్ జాతిని అహింసామూర్తులుగా మలచిన **ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్**ను ప్రజలు **"సరిహద్దు గాంధీ"**గా కీర్తించారు. అహింసా సిద్ధాంతంలోని బలాన్ని, సుదృఢ స్వభావాన్ని నేటి యువత అలవరచుకోవాలి.

గాంధీజీ దక్షిణాఫ్రికాలోని **'నేటాల్ ఇండియన్ కాంగ్రెస్'** వ్యవస్థాపక కార్యదర్శిగా ఉన్న సమయంలో అప్పు తెచ్చి ప్రజా కార్యక్రమాలు చేయకూడదని భావించి, గౌరవ సభ్యులందరినీ నెలవారీ చందాకు బదులుగా వార్షిక చందా జమ చేయమని కోరారు.

గాంధీజీ చాలా మితవ్యయి. అవసరాన్ని బట్టి తగినంత మాత్రమే ఖర్చు పెట్టేవారు. **"ఎవరి ఖర్చు అయితే వారి ఆదాయం కన్నా ఎక్కువగా ఉంటుందో అతనే నిజమైన పేదవాడు"** అని భావించారు. గాంధీజీ డబ్బు వినియోగం పట్ల ఎంత అప్రమత్తంగా ఉండేవారో దీని ద్వారా తెలుస్తుంది. ఈ విధంగా నిరాడంబరమైన జీవితాన్ని గడపడం అలవాటు చేసుకోవడం ద్వారా నేటి యువత డబ్బు విలువ ఎంత గొప్పదో గుర్తించవచ్చు. నమ్మిన సిద్ధాంతాల కోసం అంకితభావంతో పనిచేయడం అనేది గాంధీజీ నుండి జిజ్ఞాస కలిగిన నేటి యువత ఎంతైనా నేర్చుకోవచ్చు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

వ్యాపారం మరియు ఇతర పనుల నిమిత్తం దక్షిణాఫ్రికాలో జీవించే పార్శీలు, క్రైస్తవులు, మరాఠీలు, గుజరాతీలు, మద్రాసీలు, పంజాబీలు, సింధీ ప్రాంతవాసులు, కచ్ ప్రాంతవారు, సూరత్ ప్రాంతవారు భాష, ప్రాంతం మొదలైన భేదాలను మరచి అందరూ సగటు భారతీయులుగా ఒక సంఘాన్ని స్థాపించి కలిసి జీవించాలని, ఆ సంఘంలో జీతం తీసుకోకుండా పనిచేస్తానని చెప్పిన త్యాగధనుడు, సమైక్యతావాది గాంధీజీ నేటి యువతకు ఎంతగానో ఆదర్శం. సభలు, సమావేశాలు నిర్వహించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు ఒకరి అభిప్రాయాలను మరొకరు పంచుకోవాలని గాంధీజీ ఆనాడే సూచించారు.

గాంధీజీ పరధర్మం గురించి చింతించే ముందు స్వధర్మం గురించి తెలుసుకోమని ప్రబోధించారు. అంతరాత్మ ప్రబోధం మేరకు నడుచుకోవడమంటే గాంధీజీకి ఆనందంగా ఉండేది. వాస్తవానికి విరుద్ధాచరణ కష్టదాయకం, దుఃఖప్రదం. కాబట్టి నేటి యువత ఆత్మన్యూనతాభావాన్ని విడిచిపెట్టి జీవితానికి పునాది వేసుకొని ఆత్మసన్మాన సంగ్రామానికి నాంది పలకాలి.

**"యాదృశీ భావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ"** అంటే ఎవరికి ఎటువంటి తలంపు కలుగునో అతనికి అటువంటి ఫలితం లభించును. ఇది గాంధీజీకి నచ్చిన సూక్తి. పేదలకు సాయపడటం గాంధీజీకి ఎంతో ఇష్టం. ఆ అభిలాషే తనను పేదలతో కలిపి, వారితో మంచి సంబంధం పెంపొందడానికి దోహదపడిందని ఆయన విశ్వాసం. ఈశ్వర సాక్షాత్కారం కోసమే తాను సేవాధర్మాన్ని స్వీకరించినట్లు చెప్పుకున్నారు గాంధీజీ. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగానే ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా **"Not Me But You"** (నాకోసం కాదు, మీకోసం) అనే నినాదంతో విద్యాసంస్థల్లో **ఎన్.ఎస్.ఎస్. (జాతీయ సేవా పథకం)** యూనిట్లను ప్రారంభించి, యువకుల్లో మానవీయ కోణంతో కూడుకున్న సేవాభావాన్ని పెంపొందిస్తున్నారు.

ఎచట ఉదారత, సహిష్ణుత, సత్యనిష్ఠ ఉంటాయో అచట భేదాభిప్రాయాలు కూడా లాభదాయకాలే అవుతాయని, దానికి వినమ్రత, ఉద్యమశీలత, కర్తవ్యపారాయణత దోహదం చేస్తాయని గాంధీజీ అభిప్రాయపడ్డారు. దీని వలన యువతలో ఆత్మనిరీక్షణ పెరుగుతుందని చెప్పారు. అలహాబాద్‌లో జరిగిన ఒక చిన్న సంఘటన సందర్భంగా అన్నిపలువరి సాయం కూడా తనకు అవసరమని భావించారు గాంధీజీ. కాబట్టి నేటి యువత అందరితో కలిసి మెలసి ఉంటూ ముందుకు సాగాలని తెలుస్తుంది.

గాంధీజీలో రాజభక్తి అధికం. ఆయన తన రాజభక్తిని ఏనాడూ అమ్ముకోలేదు. అంతేకాదు, దాని ద్వారా స్వప్రయోజనం పొందాలని కూడా భావించలేదు. రాజభక్తిని కలిగి ఉండటం అనేది ఒక విధి అని భావించారు. బ్రిటిష్ వారు ఆలపించే **"God Save the King"** అనే పాటను వారి పిల్లలకు కూడా నేర్పించారు. కానీ తన మనస్సులో అహింసను గురించి చర్చ అధికమైన కొద్దీ ఆ పాట పట్ల వ్యతిరేకత ఎక్కువైంది. అనగా **"రాజద్రోహులను**

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**(శత్రువులను) చంపుము, ఆ మోసగాండ్ల మోసాలను దుంపుము"** అనే వాక్యాలు తరువాత కాలంలో గాంధీజీకి గిట్టలేదు. ఆయనలోని అహింసావాది బలపడుతున్నాడనడానికి ఇది నిదర్శనం.

రాజభక్తితో పాటు, గాయపడిన సైనికులకు, అంటువ్యాధుల బారిన పడిన వారికి, రోగులకు ఉపచారం, పరిచర్యలు చేయడం గాంధీజీకి అలవాటైంది. మిత్రులైనా, పరులైనా వారికి ఉపయోగపడటమంటే గాంధీజీకి ఎంతో ప్రీతి. దక్షిణాఫ్రికాలోని భారతీయుల స్థితిగతుల గురించి బొంబాయి, పూణే, మద్రాసు, కలకత్తా మొదలైన ప్రాంతాల్లో సభల ద్వారా తెలియజేయడానికి **సర్ ఫిరోజ్‌షా మెహతా**, **లోకమాన్య బాలగంగాధర్ తిలక్**, **గోపాలకృష్ణ గోఖలే**లను వివిధ సమయాల్లో కలవటం జరిగింది. అప్పుడు గాంధీజీ ఫిరోజ్‌షా గారిని హిమాలయంగాను, తిలక్ గారిని సముద్రంగాను, గోఖలే గారిని గంగానదిగాను భావించారు. హిమాలయం పైకెక్కడం కష్టం; సముద్రంలో దిగాలంటే భయం; కానీ గంగానది ఒడిలో ఆడుకోవచ్చు, దానిలో నావ మీద ప్రయాణించవచ్చు అనే నిశ్చితాభిప్రాయానికి వచ్చారు. ఈ విధమైన అన్వేషణతో తన భవిష్యత్ జీవితానికి గోఖలే గారిని రాజకీయ గురువుగా స్వీకరించి భారతదేశమంతా కలియతిరిగారు.

పూణెలో వివిధ పార్టీలకు చెందిన **లోకమాన్య తిలక్**ను, **గోపాలకృష్ణ గోఖలే**ను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి తన ఉపన్యాసాన్ని వినిపించేందుకు చేసిన ప్రయత్నాన్ని బట్టి, వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులను సమన్వయపరచుకొని వారి సహాయ సహకారాలను పొందటం అనేది నేటి యువతకు విజయరహస్యం (**Success Formula**) కాగలదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

గాంధీజీ ప్రతి సన్నివేశంలో ఆశావాద దృక్పథాన్ని కలిగి ఉండేవారు. ఇది అనేక సందర్భాల్లో నిరూపించబడింది. తన కార్యక్రమాలను గాంధీజీ ప్రాధాన్యతా క్రమంలో **'అత్యవసరం', 'అవసరం', 'అనవసరం'** అని వర్గీకరించుకుని ముందుకు సాగిపోయేవారు. జీవితం అనేది తెరిచిన పుస్తకం కాదని, మనం వెళ్లాలనుకునే ప్రతి చోటా రెడ్ కార్పెట్‌తో స్వాగతం లభించాలని గాంధీజీ ఎప్పుడూ కోరుకోలేదు. మొదట్లో ఇలా అనుకున్న సందర్భాలు కూడా చాలా తక్కువ. మనం ఎవరినైతే కలవడానికి వెళ్తామో వారికి ప్రజల్లో ఉన్న విశ్వసనీయతను తెలుసుకోగలిగితే మనం నిరాశకు లోనుకాము అని అంటారు. అంతేకాదు, మనం కలవడానికి వెళ్లినప్పుడు వారు మనల్ని శల్యపరీక్ష చేస్తారని, మన మాటలను నీతిగా ఆలకిస్తారని తెలుసుకున్న గాంధీజీ తన మాటల్లో అతిశయోక్తులు లేకుండా విశ్వాసం, నమ్మకం కలిగించే విధంగా, సత్యపరాయణత్వం కలిగి ఉండే విధంగా తపించడం వల్ల ఎందరో గొప్పవారి స్నేహాన్ని, ఆదరాభిమానాలను, పితృవాత్సల్య భావాన్ని పొంది మహాత్ముడయ్యారు. ఈ విధమైన వ్యవహారదక్షత, కార్యనిర్వహణాధికారం, చేపట్టిన పనిపట్ల అంకితభావాన్ని పెంపొందించుకోవడం నేటి యువతలోని నాయకత్వ లక్షణాలను బలోపేతం చేయగలవు. వివిధ పార్టీలు, వర్గాలకు చెందిన వ్యక్తులను కాక, వారి విధానాలను

వ్యతిరేకించాలని పరమార్థాన్ని గాంధీజీ నుండి నేటి యువత స్వీకరించాలి. గాంధీజీ తాను చెప్పిన ప్రతి విషయానికి, చేసే ప్రతి పనికి తన దగ్గర సాక్ష్యం (Proof) ఉండేదని నిర్భయంగా చెప్పేవారు. మనుషులను వారి బాహ్యాచరణను మాత్రమే గమనించి అతని గుణగణాలను నిర్ణయించడం సరికాదని, అది అసమగ్రమని గాంధీజీ మొదటి నుంచే గ్రహించారు. తల్లిదండ్రుల సహవాసబలం వల్ల కలిగే అపారమైన అనుభవజ్ఞానం తన పిల్లలకు కలిగిందని చెప్పారు. కాబట్టి తల్లిదండ్రుల సహవాసబలం వల్ల కలిగే అపారమైన అనుభవజ్ఞానాన్ని నేటి యువత అందిపుచ్చుకోవాలి.

ఒక పని చేయాలా? వద్దా? అనే సంశయం ఏర్పడినప్పుడు **(శపథం – ప్రతిజ్ఞ)** ఒట్టు పెట్టుకోవడం వల్ల యువతకు స్పష్టమైన దృక్పథం అలవడుతుందని గాంధీజీ నిరూపించారు.

గాంధీజీకి సోమరితనమంటే అసలు సహించేది కాదు. **"Laziness is our enemy"** అని చెప్పారు. నేటి యువత తమను తాము చైతన్యపరచుకుంటూ, ఉత్సాహపరచుకుంటూ సోమరితనాన్ని జయించాలి.

ఒక్కడు చేసే పనికి పదిమంది పరుగెత్తడం, అవసరమైన పనికి ఒక్కరు కూడా రాకపోవడం అనేది నాటి సమాజంలో గాంధీజీ గమనించిన చాలా చెడ్డ వ్యవహారం. నేటి యువత ఇటువంటి వ్యవహారాల్లో సమూలమైన మార్పు తీసుకురావాలి.

తమ తమ సౌఖ్యాల కోసం లంచాలు ఇవ్వకూడదని, ఇతర అన్యాయ చెడు మార్గాలను తొక్కకూడదని, అర్జీలు పంపించి అధికారులను నిద్రపోనీయకుండా పనులు చేయించుకోవాలని గాంధీజీ అభిప్రాయం. సుదృఢమైన ప్రజాస్వామ్య పద్ధతుల్లో అధికారుల నుండి సేవలు పొందాలనేది నేటి యువతకు గాంధీజీ సలహా. తనతో కూడని వ్యవహారాలు, పనుల పట్ల చాలా తటస్థ వైఖరిని అవలంబించేవారు.

**కామం (Sex) విషయంలో** జాగ్రత్తగా ఉండాలని ప్రయత్నించి, దాని కోసం **ఇంద్రియనిగ్రహాన్ని** పొందేందుకు కృషి చేశారు. కామ, క్రోధ, మద, మత్సర మొదలగు దురలవాట్ల నుండి తమను తాము **రక్షించుకోవడం** అనేది నేటి యువతను తిరుగులేని విజేతలుగా చేయగలదు.

గాంధీజీకి తన పెండ్లి రోజే అతని **మనస్సులో ఏకపత్నీవ్రతం** అనే భావం నాటుకుంది. ఈ **బ్రహ్మచర్యం** అతని **సత్యవ్రతంలో** ఒక భాగం కూడా అయింది.

**గాంధీజీ బ్రహ్మచర్యం:**

గాంధీజీ తన **బ్రహ్మచర్యం** గురించి చెప్పేటప్పుడు తన కథనాన్ని ఇలా **ప్రస్తావించారు**. (మూడు కోతులు) భోగి జీవితానికి, త్యాగి జీవితానికి (బ్రహ్మచారి) తేడాను వివరిస్తారు.

1. **"ఇద్దరూ చూస్తూనే ఉంటారు"** కానీ బ్రహ్మచారి పరమేశ్వరుణ్ణి చూస్తూ ఉంటే, భోగి నాటకాలు, సినిమాలు చూస్తూ ఉంటాడు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

2. **"ఇద్దరూ వింటూనే ఉంటారు"** కానీ బ్రహ్మచారి భజన గీతాలను, భక్తి గీతాలను వింటూ ఉంటే, భోగి విలాస గీతాలను వింటూ ఉంటాడు.
3. **"ఇద్దరూ భుజిస్తారు"** కానీ బ్రహ్మచారి శరీరరూపంలో ఉన్న **తీర్థక్షేత్ర** పరిరక్షణ కోసం మితాహారం **మాత్రమే** భుజిస్తాడు. భోగి రుచుల కోసం రకరకాల పదార్థాలు సేవించి **ఉదరాన్ని** దుర్గంధమయం చేస్తాడు.

వాస్తవానికి **మనస్సును నిగ్రహించడం**, వాయు దిగ్బంధం కంటే కష్టం. కాబట్టి **మనస్సును** అదుపులో పెట్టుకొని ఉపవాసం చేస్తే అది **బ్రహ్మచర్యానికి** అమితంగా తోడ్పడుతుంది. ఇవి నేటి **మానవునికి** ఎంతో మేలు చేసే మార్గదర్శకాలు. **బ్రహ్మచర్య వ్రతధారణ** వల్ల శరీర రక్షణ, బుద్ధి రక్షణ, ఆత్మరక్షణ కలుగుతుందని గాంధీజీ **ప్రబోధించారు**. నేటి యువత **పెడదోవ** తొక్కకుండా **సన్మార్గంలో** పయనించటానికి బ్రహ్మచర్యం ఎంతైనా అవసరమని గాంధీ మార్గం ఋజువు చేస్తుంది.

విప్లవకారులుగా **ప్రసిద్ధి** చెంది **ప్రాణాలను అర్పించిన** నవయువకులు **చంద్రశేఖర్ ఆజాద్**, **అల్లూరి సీతారామరాజు** మొదలగు వారు కూడా గాంధీజీ పిలుపు మేరకు తొలిదశలో **స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న** వారే.

**ముగింపు:**

భారత **స్వాతంత్ర్య** సాధనకు హింసా మార్గాన్ని ఎంచుకొని, నవ్వుతూ ఉరికొయ్యకు వేలాడిన **భగత్ సింగ్** తన చివరి రోజుల్లో, అనగా **1929**లో రాసిన **"నేను నాస్తికుడిని ఎందుకయ్యాను?"** అనే వ్యాసంలో ఆయన **"మార్క్సిస్టు గాంధేయవాదిగా"** మారుతున్నట్లు చెప్పే సూచనలు ఉన్నాయని, **భగత్‌సింగ్ చరిత్రను** రాస్తున్న ప్రముఖ **చరిత్రకారుడు బిపిన్ చంద్ర** ఇటీవల తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడంటే గాంధేయవాదం ఎంత బలమైనదో అర్థం చేసుకోవచ్చు.

**"We shall either free India or die in the attempt"** లేదా **"Do or Die"** అంటూ గాంధీజీ పిలుపునిచ్చినా, ఖండాంతరాల్లోకి ఆయన **ఖ్యాతి** విస్తరించినా, గాంధీజీ కలలు కని సాధించి పెట్టిన **స్వేచ్ఛా స్వరాజ్యాన్ని** యువత సరైన విధంగా వినియోగించుకుంటూ **"సత్వర ప్రగతి – సమ్మిళిత వృద్ధి" (Faster and Inclusive Growth)** సాధించి ఆయనకు జైజైలు పలకాలని, పలుకుతారని ఆశిస్తూ...

**ఆధార గ్రంథాలు:**

గాంధీ, **మోహన్‌దాస్ కరమ్‌చంద్** – **సత్యశోధన**, నవజీవన్ పబ్లిషింగ్ హౌస్, అహమదాబాద్ – 380014.

వేమూరి రాధాకృష్ణమూర్తి – **ఆత్మకథ (అనువాదం)**, ఏడవ **పునర్ముద్రణ**, జూన్ – 2002, నవజీవన్ పబ్లిషింగ్ హౌస్, అహమదాబాద్ – 380014.